## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 24.04.2017.**

## పోలీస్ క్వాటర్స్ నందు నూతనంగా నిర్మించిన రోడ్డు డ్రైనేజిలు ప్రారంభం

ది.24.04.2017న వియవాడ నగర సాయుధ పోలీస్ క్వాటర్స్ నందు నూతనంగా 1.40 కోట్లతో నిర్మించిన రోడ్లు మరియు డ్రైనేజిలను పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగుల్ మీరా గారు లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్, నగర డి.సి.పిలు శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ ఐ.పి.యస్, శ్రీ పాలరాజు ఐ.పి.యస్, శ్రీ కాంతిరాణా టాటా ఐ.పి.యస్, మరియు అమర్‌నాద్ గర్లతో పాటు తూర్పు నియోజిక యం.యల్.ఏ. శ్రీ గద్దేరామ్మోహన్ గారు, యం.యల్.సి.బుద్దా వెంకన్న గారు, నగర మేయర్ శ్రీ కోనేరు శ్రీదర్ గారు, 17వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి చోడిశెట్టి సుజాతా గారు మరియు ఇతర అధికారులు పాల్గోన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికార్ల సంఘ నాయకులు మాట్లాడు పోలీస్ క్వాటర్స్‌లోని రోడ్లును మరియు డ్రైనేజిలను నూతనంగా నిర్మించడానికి కృషిచేసిన తూర్పు నియోజిక యం.యల్.ఏ. శ్రీ గద్దేరామ్మోహన్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సన్మానించడం జరిగింది.

ఈ క్రమంలో తూర్పు నియోజిక యం.యల్.ఏ. శ్రీ గద్దేరామ్మోహన్ గారు, మాట్లాడుతూ పోలీసు వారి కుటుంబ సభ్యుల వివాహాలు చేసుకుంటానికి అనువుగా ఏ.సి.కళ్యాణ మండపాన్ని మరియు నీరు కోసం ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండటానికి వీలుగా వాటర్ ట్యాంక్‌ను వీలైనంత త్వరగా నిర్మిస్తామని తెలియజేయడమైనది.

---xx----